ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.16.02.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో భారత్ టెక్స్ 2025లో పాల్గొంటారు.
2. నిన్న సాయంత్రం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 10 మందికి పైగా గాయపడగా, కొందరు చనిపోయారని అధికారులు తెలిపారు.
3. కేవలం ఒక దశాబ్ద కాలంలో భారతదేశం ప్రపంచంలోని ఐదు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
4. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2025లో, నిన్న రాత్రి వడోదరలోని కోటంబి స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ - ముంబై ఇండియనేస్ జట్టు ను రెండు వికెట్ల తేడాతో ఓడించింది.

**MORN. PM-BHARAT TEX 2025 (WITH V/C)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో - భారత్ టెక్స్ 2025లో పాల్గొంటారు. ఈనెల 14న ప్రారంభమైన భారత్ టెక్స్ 2025 ఈనెల 17 వరకు కొనసాగుతుంది. ఈ ఈవెంట్ ముడి పదార్థాల నుండి తయారుచేసిన వస్తువులతో సహా పలు రకాల వస్త్రాలను భారత్ టెక్స్ లో ప్రదర్శిస్తారు. Bharat Tex-2025 అనే ఈ మెగా ఎక్స్ పో రెండు వేదికల్లో విస్తరించి, 70కి పైగా సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశాలు, బృంద చర్చలు, అంతర్జాతీయ స్థాయి సదస్సులు నిర్వహించి వస్త్ర రంగ సమగ్ర విధానా న్ని వివరిస్తుంది . ఈ సదస్సులో ప్రపంచ ప్రముఖ వస్త్ర పరిశ్రమ CEOలు, 5 వేలకు పైగా ఎగ్జిబిటర్లతో సహా 120 దేశాల నుండి

6 వేల  మందికి పైగా  అంతర్జాతీయ కొనుగోలుదారులు   ఈ ఎక్స్ పో లో పాల్గొంటారని భావిస్తున్నారు.

**NSD**

**NADDA MEETING**

నిన్న ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ    జాతీయ  అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షతన పార్టీ ప్రధాన కార్యదర్శుల సమావేశం జరిగింది.  ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు బీఎల్ సంతోష్, వినోద్ తావ్డే, తరుణ్ చుగ్ తదితరులు పాల్గొన్నారు.

**NSD**

**DELHI**

నిన్న సాయంత్రం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో  జరిగిన తొక్కిసలాట ఘటనలో 10 మందికి పైగా గాయపడగా,  కొందరు చనిపోయారని అధికారులు తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ప్రయాణికులు ఒక్కసారిగా హడావిడిగా రావడంతో ఈ ఘటన జరిగిందని, ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించామని, ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని    మంత్రి  తెలిపారు.  మహాకుంభ్, ప్రయాగ్‌రాజ్ రద్దీని తగ్గించడానికి నాలుగు ప్రత్యేక రైళ్లను తక్షణమే     అందుబాటులోకి తెచ్చామని, పరిస్థితి అదుపులోకి వచ్చిందని వైష్ణవ్ చెప్పారు.  రద్దీ తగ్గించడానికి  సహాయక చర్యలను ముమ్మరం చేయడానికి జాతీయ విపత్తు స్పందన దళాన్ని కూడా నియమించినట్టు తెలిపారు.  ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విచారం వ్యక్తం చేశారు.  తొక్కిసలాట  లో కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి తాను సానుభూతి ప్రకటిస్తున్నాని,    గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని  మోదీ  ప్రార్థించారు. ప్రమాదంపై వైష్ణవ్ ,  ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ,  ఇతర సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు.

**NSD**

**BJP-MCD**

ఢిల్లీలో నిన్న ముగ్గురు ఆమ్ ఆద్మీ పార్టీ కౌన్సిలర్లు భారతీయ జనతా పార్టీలో చేరారు. దీంతో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఏప్రిల్‌లో ఎంసీడీకి మేయర్ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 2024లో జరిగిన చివరి మేయర్ ఎన్నికల్లో ఆప్ మూడు ఓట్లతో విజయం సాధించింది. ఆండ్రూస్ గంజ్ నుండి అనితా బసోయా , హరి నగర్ నుండి నిఖిల్ చప్రానా, RK పురం నుండి ధరంవీర్ లు బిజెపిలో చేరారు. దీంతో ఎంసీడీ హౌస్‌లో బీజేపీ బలం 116కు చేరుకోగా, ఆప్‌కి ఇప్పుడు 114 మంది సభ్యులు ఉన్నారు. కాంగ్రెస్‌కు ఎనిమిది మంది సభ్యులున్నారు. MCD హౌస్‌లో మొత్తం 250 మంది సభ్యుల బలం ఉంది. 12 ఖాళీలు ఉండగా, 11 మంది సభ్యులు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఒకరు లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా ఎన్నికయ్యారు. ఫిబ్రవరి 5న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది మంది బీజేపీ కౌన్సిలర్లు , ముగ్గురు ఆప్ కౌన్సిలర్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

**NSD**

**MORN. PM SUMMIT**

కేవలం ఒక దశాబ్ద కాలంలో భారతదేశం ప్రపంచంలోని ఐదు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నా రు. అలాగే రానున్న సంవత్సరాల్లో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. నిన్న ఢిల్లీలో ఒక మీడియా సంస్థ ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగిస్తూ మోదీ... భారత్ పై ప్రపంచ దేశాల విశ్వాసం గతంలో కంటే బలంగా ఉందని అన్నారు. 2014 నుండి భారత్ వేగవంతమైన అభివృద్ధి పథంలో పయనిస్తోందని, పారిశ్రామిక విప్లవంలో ప్రపంచ దేశాలతో కలిసి ముందుకు సాగడానికి సిద్ధంగా ఉందని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. వ్యాపారాన్ని తమ ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చిందని అన్నారు. తమ ప్రభుత్వం ప్రైవేట్ రంగాన్ని కీలక భాగస్వామిగా చూస్తోందని మోదీ చెప్పారు.

**NSD**

## PM KASHI TAMIL SAMAGAM

కాశీ తమిళ సంగమం 2025లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కోరారు. కాశీ తమిళ సంగమం , కాశీకి - తమిళనాడు కు మధ్య శాశ్వతమైన నాగరికత బంధాల వేడుక అని మోదీ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నా రు. శతాబ్దాలుగా విరాజిల్లుతున్న ఆధ్యాత్మిక , సాంస్కృతిక, చారిత్రక సంబంధాలను ఈ వేదిక ఒకచోటకు చేర్చిందన్నారు. ఇది 'ఏక్ భారత్ , శ్రేష్ఠ భారత్ ' స్ఫూర్తిని కలిగిస్తుందని కూడా నరేంద్రమోదీ అన్నారు.

**NSD**

## WPL T20-CRICKET RESULT

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2025లో, నిన్న రాత్రి వడోదరలోని కోటంబి స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ - ముంబై ఇండియన్స్ జట్టును రెండు వికెట్ల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 19.1 ఓవర్లలో 164 పరుగులకు ఆలౌటైంది. ముంబై తరఫున నాట్ స్కివర్ బ్రంట్ 59 బంతుల్లో 80 పరుగులు చేయగా, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 22 బంతుల్లో 42 పరుగులు చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున అన్నాబెల్ సదర్లాండ్ మూడు వికెట్లు పడగొట్టగా , శిఖా పాండే రెండు వికెట్లు తీశారు. 165 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ – 8 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. షఫాలీ వర్మ 18 బంతుల్లో 43, సారా బ్రైస్ 10 బంతుల్లో 21 పరుగులు చేశారు. నికి ప్రసాద్ 33 బంతుల్లో 35 పరుగులు చేసి ఢిల్లీ క్యాపిటల్స్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ముంబై ఇండియన్స్ తరఫున హేలీ మాథ్యూస్, అమీలియా కెర్‌లు చెరో రెండు వికెట్లు తీశారు. ప్రసాద్ - ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచారు. ఈరోజు వడోదరలోని కోటంబి స్టేడియంలో గుజరాత్ జెయింట్స్ - యూపీ వారియర్స్ తలపడనుంది.

**NSD**

## CRICKET CHAMPIONS TROPHY

దుబాయ్ లో జరగనున్న   ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీలో పాల్గొనేందుకు   భారత క్రికెట్ జట్టు రోహిత్ శర్మ నేతృత్వంలో నిన్న బయలుదేరింది. కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ శుభమన్ గిల్, విరాట్ కోహ్లీ ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విమానాశ్రయానికి చేరుకోగా, వారికి వీడ్కోలు పలికేందుకు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు విమానాశ్రయానికి వచ్చారు. కాగా ఈ నెల 20 న భారత్ జట్టు బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. 23న పాకిస్తాన్‌తోను, మార్చి  2న న్యూజిలాండ్ తో తలపడనుంది. జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా ఆటకు దూరంగా ఉన్నారు. యువ క్రికెటర్లు అర్షదీప్ సింగ్   ,హర్షిత్ రానా అద్భుతమైన ఆటతీరు కనబరిచే అవకాశం ఉందని భావిస్తున్నారు.

**NSD**

**PUNJAB DEPORTERS**

అమెరికా నుంచి బహిష్కరణకు గురైన భారతీయ అక్రమ వలసదారులను తీసుకొస్తున్న విమానాన్ని అమృత్సర్లో మరొకసారి దించడంపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మన్ అభ్యంతరం వ్య క్తం  చేశారు. దీనికి సమాధానంగా బిజెపి జాతీయ ప్రతినిధి   ఆర్పీ సింగ్ మాట్లాడుతూ... ఈ సమస్యను రాజకీయం చేయొద్దని అన్నారు. నిన్న సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మన్ మాట్లాడుతూ ... దేశంలో వందల విమానాశ్రయాలు ఉండగా కేంద్ర ప్రభుత్వం విదేశీ వ్యవహారాల శాఖ విమానాలను దించేందుకు అమృత్ సర్ ను ఎందుకు ఎంచుకుందని ప్రశ్నించారు.

**NSD**

**VISHNU MP-I 16.02.2025**
**MORN. PM-BHARAT TEX 2025 (WITH V/C)**

Prime Minister Narendra Modi will participate in Bharat Tex 2025 at Bharat Mandapam in New Delhi today. He will also address the gathering on the occasion. Bharat Tex 2025, a major global event, is being held from February 14th to 17th at the Bharat Mandapam. The event brings together

the entire textile value chain, from raw materials to finished products, including accessories, under one roof. Our correspodnent has filed this report:

**(V/C ENG SUPARNA/HINDI RAHISUDDIN)**

***Bharat Tex platform is the textile industry's largest and most comprehensive event comprising a mega expo, spread across two venues, and showcasing the entire textile ecosystem. It will also feature a Global scale conference featuring over 70 conference sessions, Roundtables, Panel Discussions, and master classes. The exhibition will also feature Special Innovation and Start up Pavilions. It will also include hackathons based Startup Pitch Fest and innovation fests, Tech tanks and design challenges providing funding opportunities for startups through leading investors. This event is expected to attract policymakers and global CEOs, over 5000 Exhibitors, 6000 international buyers from over 120 countries among various other visitors. Over 25 Leading Global textile bodies and associations from across the world including International Textile Manufacturers Federation (ITMF), International Cotton Advisory Committee (ICAC) among others will also participate. With Pallavi, Suparna Saikia, Akashvani News, Delhi.***

**<><><> CB/PALLAVI/0446 HRS**

**VISHNU MP-I 16.02.2025**
**MORN. PM SUMMIT**

Prime Minister Narendra Modi has said that India is not only at the center of global discussions about the future but is also leading these discourses. Addressing a summit organized by a media house in Delhi yesterday, Mr. Modi said India enjoys a position globally which it had never enjoyed before. He noted that confidence in India is stronger than ever, be it major nations or global platforms.

**(S/B PM MODI)**

Prime Minister Modi asserted that India has been on a rapid development trajectory since 2014. He highlighted that, in just a decade, India became one of the top five economies of the world. Mr. Modi expressed confidence that India will become the third largest economy in

the coming years. He added that India missed the first three industrial revolutions but is ready to move forward with the world in the fourth. He also highlighted that his government has transformed the fear of business into the ease of doing business. Mr. Modi further added that his government sees the private sector as a key partner in India's journey towards becoming a Viksit Bharat.

**<><><> CB/Suparna/0437 HRS**

**DELHI RS - STAMPEDE**

In Delhi, over 10 people were injured while some are feared dead after a stampede-like situation broke out at the New Delhi railway station last evening, said officials. Those injured were admitted to hospital for treatment, informed Union Railway Minister Ashwini Vaishnaw. He said that the incident occurred due to sudden rush of passengers and added that a high-level inquiry has been ordered into the incident. He said the situation is now under control.

Mr Vaishnaw said that four special trains were immediately pressed into service for Mahakumbh, Prayagraj to clear the rush and situation was brought under control. A team of National Disaster Response Force was also deployed to assist in crowd management and take control of relief measures.

Prime Minister Narendra Modi also expressed grief over the incident. Mr Modi said that he is distressed by the stampede and his thoughts are with all those who have lost their loved ones. He prayed for the speedy recovery of those injured. Mr Modi said that the authorities are assisting all those who have been affected by this stampede.

Union Home Minister Amit Shah said that he spoke to Mr Vaishnav, Lieutenant Governor of Delhi VK Saxena and other concerned officials regarding the accident.

**AKS NP-I 15.02.2025**

**BJP-MCD**

In Delhi, three Aam Aadmi Party councillors joined the Bharatiya Janata Party today. With this, the BJP became the single largest party in the Municipal Corporation of Delhi. The mayoral polls for the MCD is scheduled for April. The AAP had won the last mayoral election, held in November 2024, by three votes. The three councillors who switched over to the BJP are Anita Basoya from Andrews Ganj, Nikhil Chaprana from Hari Nagar and and Dharamvir from R K Puram.

With this, the BJP's strength in the MCD House has increased to 116, while the AAP now has 114 members. The Congress has eight members. The MCD House has a strength of 250 members. There are 12 vacancies -- 11 members got elected as MLA in the recent assembly poll and one was elected as MP in Lok Sabha elections. In the February 5 Assembly polls, eight BJP councilors and three AAP councillors got elected to the assembly.

Besides the councilors, the seven Lok Sabha MPs, all of BJP, three Rajya Sabha MPs, all of AAP and 14 nominated MLAs in Delhi are voters in the polls for mayor and deputy mayor of the Municipal Corporation of Delhi. Since the BJP has won the Delhi assembly polls by bagging 48 seats this time, the BJP is going to have 10 of its MLAs nominated to the MCD. On the other hand, the AAP will have four MLA nominations for the civic body as it won 22 seats. In the 2022 MCD polls, the AAP had won 134 wards, the BJP 104, the Congress nine and three are Independents.

<><>DD NEWS/PTI/0150 HRS

**AKS NP-I 15-02-2024**

**NADDA MEETING**

BJP President JP Nadda today chaired party General Secretaries' meeting at BJP headquarters in Delhi. The meeting was attended by party General Secretaries BL Santhosh, Vinod Tawde, Tarun Chugh and others.

<><>Suparna/2245 hrs

**AKS NP-I 15-02-2024**

**PM KASHI TAMIL SAMAGAM**

Prime Minister Narendra Modi has urged everyone to be a part of Kashi Tamil Sangamam 2025. In a social media post, Mr Modi said Kashi Tamil Sangamam is a celebration of the timeless civilizational bonds between Kashi and Tamil Nadu. He added that this forum brings together the spiritual, cultural and historical connections that have flourished for centuries. Mr Modi said it also highlights the spirit of ‘Ek Bharat, Shrestha Bharat.’

**<><>Suparna/2151 hrs**

**AKS NP-II 15-02-2024**

**WPL T20-CRICKET RESULT**

In the Women's Premier League 2025, Delhi Capitals defeated Mumbai Indians by two wickets in a thrilling encounter at Kotambi Stadium in Vadodara tonight. Batting first, Mumbai Indians were bundled out for 164 in 19.1 overs. For Mumbai, Nat Sciver-Brunt scored 80 runs off 59 balls while Captain Harmanpreet Kaur smashed 42 runs off 22 balls. Annabel Sutherland scalped three wickets for the Delhi Capitals while Shikha Pandey claimed two wickets.

Chasing a target of 165 runs, Delhi lost wickets at regular intervals but managed to get past the score with the help of Shafali Verma's 18-ball 43 and Sarah Bryce's 10-ball 21. Niki Prasad scored 35 runs off 33 balls keeping Delhi Capitals on the right track. For Mumbai Indians, Hayley Matthews and Amelia Kerr scalped two wickets each. Prasad was declared the player of the match.

Tomorrow, Gujarat Giants Women will take on UP Warriorz Women at Kotambi Stadium in Vadodara.

**<><>NET/0056 HRS**

**SANJIO:KAVITA EP-I 15.02.2025**

**PUNJAB - DEPORTEES**

Following Punjab Chief Minister Bhagwant Singh Mann’s accusation that the Centre is attempting to defame the state as part of a conspiracy by landing the aircraft of Indian deportees from the US at Amritsar once again, the BJP National Spokesperson RP Singh has hit back saying stop politicizing the issue and promoting conspiracy theories due to lack of knowledge. Chief Minister Mann, in a pres conference at Amritsar, last evening, had questioned the move of the Central government and the MEA to choose Amritsar for landing the plane here whereas there are hundreds of other airports in the country. The Spokesperson Singh, taking to social media, today, said that Amritsar is the closest international airport for flights entering India from the USA. That's why the US plane carrying illegal immigrants is landing there.

Meanwhile, quoting official sources our Jalandhar Correspondent reports that another special flight carrying more than One Hundred Indian deportees from the US will be landing at Amritsar’s Sri Guru Ram Dass Jee International Airport, tonight. Out of these deportees more than 60 are said to be from Punjab. Over 30 belong to Haryana and others are from Rajasthan, Gujarat, Uttar Pradesh, Goa, and Maharashtra. A third plane is

also expected to land at Amritsar tomorrow with a large number of Indians who are being deported from the states for illegally entering and staying there. Earlier, a US military plane carrying 104 deportees aboard had landed at Amritsar on 5th of this month.

<><>**<> RNU/ JALANDHAR/MAIL/1642 HRS.**